Spilled secrets and
footprints on the shore
we rise as vapours
fall as raindrops
turning into runaway streams
to the ocean bound
holding back misty tears
we are water.

Dewdrops on grass
bubbles surface
shine
smile
blink
disappear
unseen
water we are.

✧✧✧✧✧

13. జలాలం మనం

వడివడిగా ప్రవహించే కలల నదులు
కోరికలు, ఆశలు
నా హృదయపు లోతుల్నుంచి;
సముద్రంలో కలిసిపోవాలని
కలిసి, విలీనమై
ఒక అలగా
ఓ నిశ్శబ్ద రాత్రిపైన
మనం జలాలం!

విరజిమ్మబడిన రహస్యాలు
తీరాన పదముద్రలు
మనం పైకిలేస్తాం ఆవిరిగా
పడిపోతాం వాన చుక్కలుగా
ఏర్లుగా మారి పరవళ్లు తొక్కుతూ
సముద్రం వేపు పయనిస్తాం
కన్నీళ్లను బిగబట్టుకుని
మనం జలాలం!

పచ్చగడ్డిపై పొగమంచు బిందువులం
పైకుబికిన బుడగలం
ప్రకాశిస్తూ
చిరునవ్వుల్తో
మిణుకు మిణుకుమంటూ అదృశ్యమవుతాం
కానరాకుండా,
మనం జలాలం!

✧✧✧✧✧

14. Everything…

Every flower withers
every leaf falls
without regret
or grief.

Wind just blows
water just flows
without why or
question.

Leafing through every possibility
nothing stays
the way I remember it.
Why worry?

15. Dolce Vita

Sometimes we aren’t
given a choice.

A profound sadness
in the full moon’s blue glow.

Brings joy
I never thought possible.

I seek that joy.
A new direction to follow.

✧✧✧✧✧

14. ప్రతిదీ...

ప్రతి పువ్వు వాడిపోతుంది
ప్రతి ఆకూ రాలిపోతుంది
పశ్చాత్తాపం లేకుండా
పరితాపమూ లేకుండా,

గాలి అలా వస్తుంది
నీరు అలా ప్రవహిస్తుంది
ఎందుకని అడగకుండా
ప్రశ్నించకుండా,

ప్రతి సాధ్యసాధ్యాలను శోధిస్తే
తెలుస్తుంది, ఏదీ శాశ్వతం కాదని
నాకు తెలిసిన పధంలో
ఇంకెందుకీ విచారం?

15. మధురమైన జీవితం

కొన్నిసార్లు మనకు ఇవ్వబడదు
అవకాశం

నిగూఢమైన విచారం
పూర్ణచంద్రుడి నీలికాంతిలో

తెస్తుంది ఆనందాన్ని
నేను సాధ్యం కాదనుకున్న చోట

నాకు కావాలి ఆ ఆనందం,
అనుసరించేందుకు కొత్త దిశ.

✧✧✧✧✧

16. Infinite Time, Boundless Love

(1)

Come with me
liberate our souls from
trivial pursuit.

Remember
seeking passion
never stops.

Lovers always find love
rivers always
find the oceans
drop by drop
after journeys
through mountains
plains
deserts
thousands of miles
to converge
and vanish.

(2)

I will show you the origin
of infinite time
where the darkness
inseparable from the light
can be seen only through
changing seasons

16. అనంతకాలం, అపరిమిత ప్రేమ

1

నాతో రా
మన ఆత్మలను విడిపించు
వృథా వెదుకులాటల నుంచి

గుర్తుంచుకో
ఉద్వేగాలకై అన్వేషణ
ఆగిపోదేనాడూ.

ప్రేమికులకెల్లప్పుడూ దొరుకుతుంది ప్రేమ
నదులు ఎప్పుడూ
కనుగొంటాయి సముద్రాన్ని
బొట్లుబొట్లుగా
పయనిస్తూ
కొండలు, మైదానాలు, ఎడారులు దాటి
వేలాది మైళ్లు ప్రవహించి
కలిసి అదృశ్యమవుతాయి.

2

నీకు చూపిస్తాను
అనంతకాలపు జన్మస్థానాన్ని.
చీకటి వెలుగులు
అవిభాజ్యమైన చోటును
అది కానవస్తుంది
ఋతువుల మార్పులలో

spring buds
summer blossoms
autumn leaves and
wrinkled winter skins.

(3)

The nature of time
is not loneliness but companionship.
Exhale isolation
stretch hands
catch the light
inhale love
open the doors of your heart and
let feet dance to the music of life
the fragrance of passion.

(4)

Love is to the lover
what the lover is to love,
like a seed to a flower
a flower to a seed.

Time a messenger of love
an angel
that resides inside hearts.

You can't own it
just feel it through the senses:

వసంతపు మొగ్గలలో
వేసవి పూల వికాసంలో
శరత్కాలపు ఆకులలో
ముడతలు పడిన శిశిర చర్మాలలో

3

కాలపు స్వభావం
ఒంటరితనం కాదు, అది తోడు
విడిగా ఉండడానిని బయటకు వదలి
చేతులు జాపు
వెలుగును పట్టుకో
ప్రేమను నిశ్వసించు
నీ హృదయ ద్వారాలను తెరచి
జీవన సంగీతానికి పాదాలను నృత్యం చేయనీ.
ఉద్వేగాల పరిమళాలలో.

4

ప్రేమ ప్రేమికులకు
ప్రేమికుడు ప్రేమకు
విత్తనం పుష్పానికెలాగో
పుష్పానికి అలా విత్తనం.

ప్రేమకు వార్తాహరుడు కాలం
హృదయాలలో నివసించే
దేవదూత

నీవు దానిని స్వంతం చేసుకోలేవు
ఇంద్రియగోచరమైనదది

touch, smell, taste, sight and sound
spirit bound.

(5)

Desires are the oceans
waiting for rivers to arrive
in rapid procession
waves
rise like kissing lips
infused with celestial tastes.

Love is life
its genesis, radiance
and creation: a river
seeking the ocean.

✧✧✧✧✧

స్పర్శ, వాసన, రుచి, చూపు, శబ్దం ద్వారా
ఆత్మకు బంధింపబడినది.

5

కోరికలు సముద్రాల్లాంటివి
నదుల కోసం ఎదురు చూస్తుంటాయి
వేగంగా వస్తున్న ఊరేగింపులుగా
అలలతో
ఎగిసిపడతాయి ముద్దాడే పెదాల్లా
దివ్యరుచులతో నింపబడి.

ప్రేమ అనేది జీవితం
దాని పుట్టుక, ప్రకాశం
సృష్టి; ఒక నది
సముద్రాన్ని అన్వేషించడం

✧✧✧✧✧

17. Gradual Fading

what you hear is not what I'm saying
like a stain
from a bleeding heart
no two people see
the same
colors or shades.

To create something new
is to disregard
what was there before.

Passion can bring you there
but not create it.

17A. Pining Soul

Where have the gusting winds gone
wonders the withered trees.

Where have the hauling rains gone
wonders the flooded streets.

Where have the gushing waters gone
wonders scattered debris on the beach.

What have the sweet lovers done
moan the broken hearts.

Why do we hold on to the past and
wonder where the present has gone

✧✧✧✧✧

17. క్రమేపీ మాసిపోవడం

నీవు వినేది నేను చెబుతున్నది కాదు
రక్తం కారుతున్న హృదయం నుంచి
అంటిన ఓ మరక
ఏ ఇద్దరూ
ఒకే రకంగా ఉండరు
రంగులో గాని, ఛాయలో గాని.

కొత్త దనాన్ని సృజించడమంటే
అంతకు ముందున్న దానిని
తిరస్కరించడం, పట్టించుకోకపోవడం.

ఉద్వేగం నిన్నక్కడకు తీసుకువెళ్తుంది
కాని, సృష్టించదు.

17ఎ. విలపిస్తున్న ఆత్మ

'ఎక్కడికి పోయాయా వీచే గాలులు' –అని
ఆశ్చర్యపోతుంటాయి వాడిన చెట్లు

–'ఎక్కడికి పోయాయా మోసుకుపోయే వర్షాలు'– అని
ఆశ్చర్యపోతుంటాయి వరదల్లో వీధులు.

–'ఎక్కడికి పోయాయా పరవళ్ల ప్రవాహాలు' –అని
ఆశ్చర్యపడుతుంటాయి బీచ్‌లో పేరుకున్న చెత్తాచెదారాలు

'ఏం చేసేవారీ మధుర ప్రేమికులు' –అని
విలపిస్తాయి పగిలిన హృదయాలు.

మనం గతాన్ని పట్టుకుని వేలాడుతూ
'వర్తమానమేమైందని ఆశ్చర్యపడుతుంటాం' ఎందుకు?

✧✧✧✧✧

18. Ocean of Love

I come to you
leaving my home of
snow-capped peaks
forest streams
roaring waterfalls
running rivers
to dive into your depths
to merge in your love.

I come to make you
the soul of my senses
the eyes of my sight
the feeling of my lips
the sound of my laughter
the scent of my breath
the rhythm of my heart
the taste of my tongue.

I come to you
leaving behind
my fears
my doubts
my vulnerabilities.

O my love
take me as I am
into your embrace.
Forever
I am yours.

✧✧✧✧✧

18. ప్రేమ సముద్రం

నేను వచ్చాను నీ దగ్గరకు
మంచు కప్పిన శిఖరాల
ఇంటిని వదలి

అడవి సెలయేర్లు
ఘోషించే జలపాతాలు
వడిగా ప్రవహించే నదులుగా
నీ లోతుల్లోకి దూకడానికి
నీలో కలిసి పోవడానికి.

నేను వచ్చాను నీ దగ్గరకు
నా ఇంద్రియాలకు ఆత్మగా మలుచుకోవడానికి
నా దృష్టికి కన్నులుగా
నా పెదాల అనుభూతిగా
నా నవ్వుల ధునిగా
నా ఊపిరి పరిమళంగా
నా హృదయపు లయగా
నా జిహ్వా రుచిగా

నేను వచ్చాను నీ దగ్గరకు
అన్నిటిని వదిలి
నా భయాలను
నా సందేహాలను
నా లోటుపాట్లను;
ఓ నా ప్రేమా
స్వీకరించు నన్ను నన్నుగా
నీ కౌగిలిలోకి
ఎప్పటికీ నేను నీవాడిని.

✧✧✧✧✧

19. Aching Heart

(dedicated to my father Mr. B.C. Bhargava)

It may be long ago
but I can't forget that time.

At night
I lie alone
upon the bed
composing lost words
over my chest
recollecting
those days - my father
longed to meet his eldest son.

He knew but he
wouldn't come
couldn't come.

Dust particles shimmer
in his overgrown beard
he asks his second eldest
read the scriptures
for his final departure.

How can I let you go
no chance of meeting again.

As ether
you evaporated
In front of my eyes.

I am
What's left of you
ashen residue.

✧✧✧✧✧

19. బాధాతప్త హృదయం

(పూజ్యులు నాన్నగారు బి.సి. భార్గవకు)

చాలా రోజులయ్యింది కావచ్చు
కాని, ఆ సమయాన్ని మరచిపోలేను.

రాత్రిపూట
మంచం మీద,
ఒంటరిగా పడుకున్నపుడు
పోగొట్టుకున్న పదాల్ని తెచ్చుకుని
నా ఎదపై
గుర్తు పెట్టుకుంటాను
ఆ రోజుల్ని - నా తండ్రి
తన పెద్దకుమారుడికై నిరీక్షిస్తున్న క్షణాల్ని.

ఆయనకు తెలుసు
అతడు రాడని
రాలేడనీ-

ధూళి కణాలు మెరుస్తున్నాయి
పెరిగిన అతడి గడ్డంపై
ఆయన అడిగాడు రెండో కుమారుడిని
దైవ శాసనాల్ని, దివ్య వాక్యాల్ని పఠించమని
అంతిమ ఘడియలలో-

నేను నిన్నెలా వెళ్లనిస్తాను
మరల కలుసుకునే అవకాశమే లేదు

ఈథర్ వాయువులా
నీవు ఆవిరై పోయినావు నా కళ్లముందే.

నేను, నీలో మిగిలిన
కాసింత బూడిదను.

✧✧✧✧✧

20. Beeji

(dedicated to my mother Mrs. Vidya Wati Bhargava)

She moves her hands
in rhythms of uncertainty
pointing to the corner
where the walls meet the ceiling.

With folded hands
she gathers prayers
from the air
for the wellbeing of her family.

No one there
to hear her last words
she too weak to speak.

Some nights my heart
won't let me sleep.

I wish I had her hand in mine
my voice soothing her ears
saying prayers softly
whispering small sighs of gratitude
for bringing me to life
touching her forehead tenderly
massaging her palms and feet
giving her love and dignity.

20. బీజీ

(అమ్మ విద్యావతి భార్గవకు)

ఆమె తన చేతుల్ని కదిలించేది
అనిశ్చిత లయలలో
ఓ మూలవేపు చూపిస్తూ
గోడలు, పైకప్పు కలిసేచోట

ముకుళిత హస్తాలతో
ప్రార్థనలు చేసేది
గాలిలో పోగుచేస్తూ
కుటుంబపు మంచికై

అక్కడెవ్వరూ లేరు
ఆమె ఆఖరి మాటలు వినేందుకు
మాట్లాడే శక్తి ఆమెలో లేదు

కొన్ని రాత్రుళ్లు నా గుండె
నన్ను నిద్రపోనిచ్చేది కాదు

ఆమె చేతిని నా చేతుల్లో ఉంచుకుని
నా స్వరం ఆమెకు ఉపశమనాన్నివ్వగా
మంద్రంగా ప్రార్థనలు చేస్తూ
కృతజ్ఞతల నిట్టూర్పులను విడుస్తూ
నాకు జీవితాన్ని ప్రసాదించినందుకు
ఆమె నుదుటిని తాకి
ఆమె అరచేతుల్ని, పాదాల్ని మర్దన చేస్తూ
ఆమెకు ప్రేమను, హుందాతనాన్ని ఇవ్వాలని ఆశించాను.

You are source of my origin
nucleus of my existence
my root
my essence.

Alas I was not there when
life let you go and
you took your last breath.

You were always
for your children
overlooking their faults
loving them.

You walk to the market
carry grocery bags
cook
fluffy flat bread roti
making pickles out of
spiced dreams and hopes.

Day after day you
washed dirty laundry
to the refreshing
smiles
of your children.

Still I cannot believe your
fragile body making
its way into a morgue
refrigerator
in a hospital gown.

నా పుట్టుకకు కారణం నీవు
నా ఉనికికి కేంద్రం
నా వేరు
నా సారం.

అయ్యో, నేనక్కడలేను
నీవు ఆఖరిశ్వాస పీల్చినప్పుడు
ప్రాణం నిన్ను విడిచి వెళ్లినపుడు.

నీవెప్పుడూ బతికినావు
నీ పిల్లల కోసమే
వాళ్ల తప్పుల్ని క్షమించి
ప్రేమించినావు వాళ్లను.

బజారుకు నడుచుకుంటూ పోయి
సామాను, సంచుల్ని మోసుకుంటూ వచ్చి
అన్నం, కూరలు వండి, పిండితో
చపాతీలు నొక్కి, ఆనక
ఊరుగాయల్ని చేసేదానివి
సుగంధ ద్రవ్యాల కలలు, ఆశల్తో

ప్రతి దినం, మాసిన బట్టల్ని ఉతికి
పిల్లల మోములపై
చిరునవ్వుల్ని వెలయించే దానివి

ఇంకా నేను నమ్మలేకున్నాను
నీ బలహీన దేహం
హాస్పిటల్ గౌనులో
శవాగారపు
శీతల పేటికలోకి వెళ్లడానిని.

Your trunk kept at
a far-off place Jullundur
for no known reason.

I wish
I could retrieve your favourite
dress of salwar kameez
and a woollen shawl
iron it
help you put it on
go back in time
to where all your children
huddle around a coal burning Anggeethi
you telling folk tales.

When I pour your ashes
into the holy waters of the Ganges
it reminds me of lives lived
voices spoken and heard long ago
begging forgiveness for the follies of their lives.

✧✧✧✧✧

ఇంకా నీ పాత ట్రంకుపెట్టె
దూరపు జలంధర్
ఎందుకున్నదో తెలియదు.

నేను ఆశించాను
నీకిష్టమైన సల్వార్ కమీజ్,
ఉన్ని శాలువా తీసుకువచ్చి
ఇస్త్రీ చేసి, నీకు తొడగగా
గతంలోకి మరలి
నీవు, నీ పిల్లలూ
'అంగీతి' బొగ్గుల పొయ్యి ముందు
వేడి కాచుకుంటూ, నీవు చెప్పే
జానపద గాథలు వింటూండడానిని.

నేను నీ అస్థికల్ని
పవిత్ర గంగాజలాల్లో నిమజ్జనం చేస్తున్నపుడు
నాకు గుర్తుకు తెచ్చాయి జీవితాలు
ఎన్నాళ్ల క్రితమో మాట్లాడుకున్న మాటలు
ఆనాడు చేసిన తప్పులకు క్షమాపణలు.

✧✧✧✧✧

21. Return to the Source

(dedicated to bhabhiji: sister-in-law Dr. Asha Bhargava)

Tired of impending Karma
divinity of gods
schemes of chemotherapy and
hordes of doctors
she left as if it didn't anymore matter
without uttering a word.

Her imminent going was coming
she knew
it was too much truth
for her starved stomach to digest.

All she wanted was a morsel of food
a simple taste of reality.

Ancestors await the return of bones
to the river
for a reunion to occur with
long gone souls.

Bringing her mortal remains
to the river
our hearts run backwards
with the trees outside
the speeding train –
mute and remorseful
we know
we all have to meet
our ancestors
some day.

A handful of ash
your last physical
remnant
dropped into mother Ganges
becomes a flower
drifts away.

✧✧✧✧✧

21. కుదురులోకి మరలడం

(భాభీజీ డాక్టర్ ఆశా భార్గవకు)

కర్మ అనుభవానికి
దేవతల దివ్యత్వానికి
మందుల ప్రభావానికి
వైద్యుల సమూహానికి
అలసిపోయి, ఆమె నిష్క్రమించింది
అదేమీ పెద్ద విషయం కాదన్నట్లు
ఒక్క పలుకూ లేకుండానే!

వెళ్ళిపోవడం తప్పనిసరిగా
మరలా రావడానికేనని ఆమెకు తెలుసు.
అది భరించలేని నిజం
ఆమె పొట్ట అరిగించుకోలేనంత కఠోర సత్యం.

ఆమె కోరుకున్నదల్లా పిడికెడు అన్నం
వాస్తవపు రుచి, సాధారణ ఆహారం

పూర్వీకులు ఎదురుచూస్తారు
నదిలో అస్థికలు కలవడాని కోసం
ఎప్పుడో నిష్క్రమించిన
ఆత్మల పునః కలయిక కోసం

ఆమె చితాభస్మాన్ని నదిలో కలిపినపుడు
మా హృదయాలు పరిగెత్తాయి గతంలోకి
బయట చెట్లతోబాటు, మేము ట్రెయిన్‌లో-
మౌనంగా, దుఃఖ భారంతో; మాకు తెలుసు
ఏదో ఒకరోజు మేమూ మా పూర్వీకులను కలవక తప్పదని

పిడికెడు బూడిద తల్లి గంగానదిలో
కలిసినపుడు, అది పూవుగా మారి కదిలిపోయింది.

✧✧✧✧✧

22. Qu'appelle River near Lumsden

(dedicated to my sister-in-law Mrs. Ehla Marron)

Hearing
of cancer
silenced you
forever
I lied down
on sofa
and wept while
the night sobbed with me.

I could only remember
the day
you catching fish
darting to escape
delighted you.

Exhausted
you walked back to the car
dancing cha-cha.

The memory of that day
will stay
with me forever.

✧✧✧✧✧

22. క్యాపెల్లె నది - లమ్‌స్‌డన్ దగ్గర

క్యాన్సర్ గురించి
వినగానే
నీవు నిశ్శబ్దమైనావు
శాశ్వతంగా

నేను సోఫాలో
వాలిపోయి
దుఃఖిస్తూనే ఉన్నాను
రాత్రి నాతోపాటు విలపిస్తుండగా.

నాకు గుర్తున్నది
నీవు చేపలు పట్టే విధానం
అవి తప్పించుకునే ప్రయత్నాలు
నీకిచ్చేవి ఆనందం.

తెలిసిపోయి
నీవు కారులో కూర్చునేదానివి
'చా చా' నృత్యం చేస్తూ వచ్చి.

ఆనాటి దృశ్యం
నాలో నిలుస్తుంది
కలకాలం.

✧✧✧✧✧

23. Unspoken

"Some words are never meant to be spoken."

I wake up in my body and
it wasn't that body anymore.
There are days I give up on my body.
I think the life I want was the life
I have had.
I want to be the water clinging to your roots.
With both hands in the soil
I feel modesty of a new beginning
splendour of a tiny sprout
kneeling to the glory of God.
I hold it and wander
into the surge of forever
the unbroken time of infinity.

24. Bare winds blow

Pain fans a flame.
No one to blame.
I find no comfort
in being alone.
No relief in being free.
I walk with aching muscles and bones
before the sunrays dry dew.
I find a flower
That was not there yesterday.

✧✧✧✧✧

23. మాట్లాడకూడనివి

(కొన్ని పదాలు ఉచ్ఛరించ తగనివి)

నేను నా శరీరంలోంచి నిద్రలేచాను
అది నా శరీరం కాదిప్పుడు
నేను నా శరీరాన్ని వదిలేసిన రోజులున్నాయి
నాక్కావాల్సింది జీవితం
అది నాకు లభ్యమయ్యింది.

నీ వేళ్లలో పైకెక్కే నీరు కావాలనుకున్నాను నేను
రెండు చేతులనూ నేలలో జొనిపి
కొత్త ప్రారంభపు వినయంతో కూడినదై
చిన్ని మొలకలోని ప్రకాశం
దేవుని ముందు మోకరిల్లడం
దానిని పట్టుకుని సంచరిస్తాను
శాశ్వతత్వంలోకి
అనంతపు, ఛేదించబడని కాలంలోకి.

24. వీస్తున్నాయి నగ్న వాయువులు

బాధ విసుర్తుంది గాలిని మంటకు,
ఎవరినీ నిందించనవసరం లేదు
నాకు రక్షణ కనిపించడం లేదు
ఒంటరిగా ఉండడంలో.
స్వేచ్ఛగా ఉండడంలోనూ లేదు ఉపశమనం.
నెప్పులు పుడుతున్న ఎముకలు, కండలతో నడుస్తున్నాను
సూర్యకిరణాలు పొగమంచును ఎండబెట్టేలోపు,
నాకు కనిపించిందో పూవు
నిన్న అక్కడ లేనిది.

✧✧✧✧✧

25. Broken Melody

Sing me a song
breathe me to life
make me alive
transform me to a heartbeat
infinite comings and goings.

Make me part of the refrain
hold me
repeat me
just one song can
bring me back to life.

26. Revelation

A new day
infuses a new energy in me
heart palpitates
new possibilities.
An ancient mantra
echoes around me
I am going to be alright.

I see
Vishnu's skin
in the shades of the sky.

Captivated
I didn't speak to any one
I am feeling great yet
feelings are not facts.

✧✧✧✧✧

25. తెగిన మాధుర్యం

నాకొక పాట పాడు
నాలోకి ఊపిరినూదు
నన్ను బ్రతికించు
నన్ను హృదయ స్పందనగా మార్చు
అనంత రాకపోకలుగా.

పల్లవి, అనుపల్లవులలో భాగాన్ని చేయి
నన్ను పట్టుకో
పునశ్చరణ చేయి
ఒక్క పాట చాలు
నన్ను మరల జీవింప జేసేందుకు!

26. ప్రకటన

ప్రతి నూతన దినమూ
నాలో నింపుతుంది కొత్త శక్తిని
హృదయం కొట్టుకుంటుంది
నూతన సాధ్యాలను, ఆవిష్కరణలతో!
ఏదో ప్రాచీన మంత్రం
నా చుట్టూ ప్రతిధ్వనిస్తుంది
నేను స్వస్థత నొందుతాను.

నేను చూస్తున్నాను
విష్ణురూపాన్ని
ఆకాశపు ఛాయలలో

దానిలో నిమగ్నమై
ఎవరితోనూ మాట్లాడలేదు నేను
నా అనుభూతి అద్భుతమైనదే, అయితే,
వాస్తవాలు కావు కదా అనుభూతులు!

✧✧✧✧✧

27. Muse

No magical thought
no miracle pen in hand.
I plant seeds on paper
sprouting stories.

Strange how they bloom as flowers
to mend broken hearts
reunite long lost friends
fill surroundings with delights.

No intention to combine them
into a manuscript but
kneeling on the floor
I am carefully harvesting an abundance.

A ray of light
streams through the window
making every word dance
to the music of illumination.

I stop to listen
it is as close as my breath
steering me to introspection
of this lonely craft of poetry
which makes me love life and so much more.

✧✧✧✧✧

27. కళామతల్లి

ఏ ఇంద్రజాలపు ఆలోచన లేదు
ఏ అద్భుత కలమూ చేతిలో లేదు
నేను విత్తుతాను కాగితం మీద విత్తనాలను,
కథల్ని మొలకెత్తిస్తూ

వింతగా అవి పూలను వికసిస్తాయి
పగిలిన హృదయాలను అతికిస్తాయి
ఎన్నడో విడిపోయిన స్నేహితులను కలుపుతాయి
చుట్టు పక్కల సంతోషంతో నింపుతాయి

వాటిని కలిపే ఆలోచన లేదు
ఒక వ్రాతప్రతిగా; అయితే
మోకాళ్ల మీద నేలపై కూర్చుని
నేను సంపదను కోసుకుంటున్నాను విస్తారంగా.

ఓ కాంతికిరణం
ప్రవహించింది కిటికీలోంచి
ప్రతి పదాన్నీ నృత్యం చేయించింది
ప్రకాశవంతమైన సంగీతానికి.

నేను ఆగి విన్నాను
అది ఉన్నది నా ఊపిరంత దగ్గరగా
నన్ను తీసుకువెళ్లింది అంతర్ముఖంలోకి
ఒంటరి కవిత్వ కళలోకి
జీవితాన్ని మరింతగా ప్రేమించేందుకు.

✧✧✧✧✧

28. Epiphany

(1)

Listening keenly
only half-believing
I wait for the sun
to melt my doubts.

Windows shut
closed and bolted
in the darkness
my mind a spinning wheel.

Desire opens doors and windows
loosens the grip
takes the winding path
out.

Breathe into my core
my inner self
listening to the ambient
birds and insects.

(2)

I am the seed
within the flower
a pool of nectar
genesis.

28. చటుక్కున అర్థం కావడం

1

శ్రద్ధగా వినడం అనేది
సగమే నమ్మడం లాంటిది
నేను ఎదురుచూస్తాను సూర్యుడి కోసం
నా సందేహాలను నివృత్తి చేసుకోవడానికి.

గవాక్షాలను మూసి
శీలలు బిగించి
చీకటిలో
నా మనస్సు ఒక చరఖా!

కోరిక తెరుస్తుంది తలుపులు, కిటికీలు
పట్టు సడలిస్తుంది
మలుపుల దారినుంచి
బయటకు తీసుకువెళ్తుంది.

నా హృదయసారంలోకి
నా అంతరాత్మలోకి నిశ్వసించు.
పక్షుల, కీటకాల
సవ్వడులను విను.

2

నేను విత్తనాన్ని
పూలలో ఉంటాను దాగి,
మకరందపు సరస్సులో,
ఆది కాండమై

One day
my prayers
offerings
will reach the sun.

With every press of breeze
flowers wither
drop to the ground
healing begins.

(3)

Discovery of
lymphatic cancer
pains and aches
treatment
after effects
aren’t random.

The pigment of skin
color of eyes
shape of lips
height
stature
no coincidence.

I am exactly as I am now
every mole and freckle
charm to love
agony and suffering
like dew
on the tip of a leaf.

ఒకరోజు నా ప్రార్థనలు
అర్పణలు చేరుతాయి సూర్యుడివి.

ప్రతి వాయువీచిక ఒత్తిడికి
వాడిపోతాయి పూలు
నేలరాలినాక
స్వస్థత మొదలవుతుంది.

3

లింఫాటిక్ కాన్సర్ కనుగొన్నాక
బాధలు, నెప్పులు,
మందులు, వాటి దుర్లక్షణాలు
అవేమీ తరచుగా రానివి కావు

చర్మపు రంగు, కళ్లు
పెదాల రూపు, ఎత్తు
ఉన్నతి, సందర్భమేమీ కాదు.

నేనిప్పుడున్నట్లే ఉన్నాను
ప్రతి పుట్టుమచ్చ, మొటిమ
ఆకర్షణీయంగానే ఉన్నాయి.
బాధ ఉన్నది నాలో
ఆకు కొసపైని పొగమంచు బిందువులా.

(4)

Will my healing
make your mouth seek my taste
forbidden apple
undeniable pleasures
of milk and honey
time after time.

In that moment
time ceases to exist
no you
no I
only love
light
flowing.

✧✧✧✧✧

4

నా స్వస్థత
నీ నోటికి నా రుచిని ఇస్తుందా
నిషిద్ధ ఏపిల్ ఫలం
తిరస్కరించలేని ఆనందాలు
పాలు, తేనె
రోజు తరువాత రోజు

ఆ క్షణంలో
కాలపు ఉనికి అదృశ్యమవుతుంది.
నీవు లేవు
నేను లేను
ప్రేమ మాత్రమే
తేలికగా
ప్రవహిస్తూ

✧✧✧✧✧

29. Many more lives

I know the beginning of life
the virginal spring
new shoots
flirting the air
grow into luscious shrubbery.

I know youth
firmly rooted, strong
season after season
sunrise and set
rain and storm
untouched by time
blessed with many new springs to come.

I know life
fragile as trembling leaves
shriveled in autumn winds
losing colors
falling silently
buried in winter snow.

I know many more lives
struggling to re-emerge
in multiple shades of light
against all odds.

✧✧✧✧✧

29. ఇంకెన్నో జీవితాలు

నాకు తెలుసు జీవపు ప్రారంభం
కొత్త వసంతం
నూతన శాఖలు
గాలితో సయ్యాటలు
సౌభాగ్యవంతమైన పొదలుగా పెరగడం

నాకు తెలుసు యవ్వనం
గట్టి వేళ్లతో, దృఢంగా
ఋతువు తరువాత ఋతువు
సూర్యోదయ, సూర్యాస్తమయాలు
వర్షాలు, తుఫానులు
కాల స్పర్శ లేకుండా
నూతన వసంతాలచే ఆశీర్వదింపబడి

నాకు తెలుసు జీవితం గురించి
వణుకుతున్న ఆకుల్లా పలచనివి
శరత్కాలపు గాలులకు ముడతలు పడి
రంగులు మాసిపోయి
నిశ్శబ్దంగా రాలిపోతూ
శిశిరపు మంచులో కూరుకుపోతాయి.

నాకు తెలుసు మరెన్నో జీవితాలు
మరల రావడానికి ఘర్షణ పడుతున్నవి
వివిధ ఛాయల కాంతిలో
అన్ని అడ్డంకులను అధిగమించి.

✧✧✧✧✧

30. Forever

whispers on my lips
echoes of my
love songs?

I will keep on singing
even when you have
no heart to love me and
I have
no peaks to scale
no seas to sail
no dreams to realise
no desires to explore
no secrets to hide.

I will keep on singing
love songs until
no breath is left.

✧✧✧✧✧

30. ఎల్లప్పటికీ

నా పెదాలపై గుసగుసలు
అవి నా ప్రేమగీతాల
ప్రతిధ్వనులా?

నేను పాడుతూనే ఉంటాను
నీకు నన్ను ప్రేమించే
హృదయం లేకున్నా
ఇంక నేనెక్కాల్సిన
శిఖరాలు లేవు
ప్రయాణించాల్సిన సముద్రాలు లేవు
ఫలించాల్సిన స్వప్నాలు లేవు
శోధించాల్సిన కోరికలు లేవు
దాచుకోవాల్సిన రహస్యాలు లేవు

నేను పాడుతూనే ఉంటాను
ప్రేమగీతాలను
ఆఖరి శ్వాస వరకూ

✧✧✧✧✧

31. Self Confidence

I continue to be drawn back
to the spirit, reminded

there is nothing I can’t have

there is nothing that I can’t do

there is nothing I can’t be

I tell you that I know myself
not owing anything to anyone
nothing can be taken away from me

go ahead, ignore me and my poetry
if it helps you with your sanity

✧✧✧✧✧

31. ఆత్మవిశ్వాసం

పరమాత్మ వేపు లాగబడ్తున్నాను నిరంతరంగా
గుర్తు చేయబడుతూ

నేను పొందలేనిదేదీ లేదని
నేను చేయలేనిదేదీ లేదని
నేను కాలేనిదేదీ లేదని

నేను చెబుతాను నా గురించి నాకు తెలుసని
ఎవరికీ ఋణపడి ఉండలేదని
నా నుంచీ ఏదీ తీసుకువెళ్లలేరనీ

ముందుకు సాగు, పట్టించుకోకు
నన్నూ, నా కవిత్వాన్నీ!
నీకది మానసిక స్వస్థత నిచ్చేట్లయితే!

✧✧✧✧✧

32. Tolerance

we must love
if we can’t
we must understand
if we can’t
we must accept
if we can’t
we must tolerate

32A. A Link

Life is a tiny
fragment of eternity
that links
what has gone and
what is to come

✧✧✧✧✧

32. సహనం

మనం ప్రేమించాలి
అలా కానట్లయితే
మనం అర్థం చేసుకోవాలి
అలా కానట్లయితే
మనం ఒప్పుకోవాలి
అలా కానట్లయితే
మనం ఓర్చుకోవాలి.

32ఎ. గొలుసు

జీవితం
శాశ్వతత్వపు చిన్ని శకలం
అది కలుపుతుంది
జరిగిపోయిన దానిని
రాబోయే దానిని.

✧✧✧✧✧

33. Live in a Moment

Hold me
lets not talk of time.

Dissolve in my soft hugs
become one
composite and complete.

Time itself is nothing.

This moment is all we have
feel its transience
its sparkle
live life in the moment.

34. Love

Love never ceases to exist.
Love has no desire
but fulfills emptiness.
Love thaws the hard-rock-heart
and makes it run like a brook.
Along the way it sings
melodies to the night.
Wakes up at dawn
to dream again
to love, thaw and run.

✧✧✧✧✧

33. ఆ క్షణంలో జీవించడం

నన్ను పట్టుకో
కాలం గురించి మాట్లాడుకోవద్దు మనం

నా మెత్తటి కౌగిలిలో కరిగిపో
ఒకటిగా
ఓ పూర్తి మిశ్రమంగా, సంపూర్ణంగా

కాలమనేదే ఓ శూన్యం.

మనకున్నదల్లా ఈ క్షణం
దాని క్షణభంగుర స్థితిని స్పృశించు
అది మెరుస్తుంది
సజీవ జీవితంలో ఆ క్షణాన.

34. ప్రేమ

ప్రేమ తన ఉనికి లేకుండా ఉండదు
ప్రేమకు లేదు కోరిక
కాని నింపుతుంది శూన్యాన్ని
ప్రేమ శిలాసదృశ హృదయాన్ని వెచ్చబరుస్తుంది
దానిని సెలయేరులా ప్రవహింపజేస్తుంది
దారిలో అది పాడుతుంది
రాత్రికి మధురగీతాలను;
ఉదయాన నిద్రలేచి
మరల కలలు కంటుంది ప్రేమకు,
ఆనక వెచ్చగా పరుగులిడుతుంది.

✧✧✧✧✧

35. Waves

Jumping, bouncing day and night
playing
always on the go
humming continuously
for whom they sing?

Swiftly moving, shivering, shimmering
absorbed in thoughts
without resting
heart full of yearnings
for what are they searching?

Rushing eagerly to the shore to see their beloved
full of hopes
crashing into foam
scatter without stopping
on finding no lover.

Continuing centuries-old search
without losing courage
deep conviction of sweet union
would that ever happen
a big question.

For many reincarnations
for a long time
I haven't been able to unlock
secret meanings of their humming
furtive songs.

It appears
coming and going
births and rebirths are
just to find out the meaning
of your surreptitious whispers.

✧✧✧✧✧

35. అలలు

గంతులు వేస్తూ, దుముకుతూ రాత్రింబవళ్లూ
ఆడుతూ
ఎప్పుడూ ముందుకే!
ఆగకుండా ఆలాపన చేస్తాయి
ఎవరికోసం అవి పాడుతున్నాయి?

వేగంగా కదుల్తూ, వణుకుతూ, మెరుస్తూ
ఆలోచనలలో కరిగి
అలుపు లేకుండా
విరహంతో నిండిన హృదయంతో
దేనికోసం అవి వెదుకుతున్నాయి?

తీరం వేపు వడిగా పరుగులిడుతూ
ప్రియుడికోసం ఎంతో ఆశతో
తీరానికి తగిలి నురగగా బద్దలై
ఆగకుండా చెదిరిపోవడం ప్రియుడు కానరాక,

శతాబ్దాల శోధన, ధైర్యాన్ని కోల్పోకుండా
మాధుర్యపు కలయికకై గాఢ నమ్మకం
అది జరుగుతుందా అనేది ఓ పెద్ద ప్రశ్న

ఎన్నో జన్మల తరువాత, ఎంతోకాలం
వాటిని గమనిస్తున్నా, కనుక్కోలేకపోయాను
వాటి పాటలలోని నిగూఢ రహస్యాన్ని.

ఆ రావడం పోవడం
జననం, పునర్జననం నాకనిపిస్తుంది
నీ రహస్య గుసగుసల అర్థం తెలుసుకునేందుకేమోనని!

✧✧✧✧✧

36. Waiting...

Truth suspended
in the air.
Pomegranate blossoms
waiting to fall
into night's darkness
till you reappear as
light of dawn

37. Autumn Leaf

Through me
you can see
the whole tree
bare, naked, almost lifeless.

My fragile whispers
once a green dream of spring
reverberate the prophecy of re-creation
new possibilities.

I am testimony that we
perish to regenerate
a new life
full of love and energy
pain and pleasures.

✧✧✧✧✧

36. నిరీక్షణ

సత్యం వేలాడుతున్నది
గాలిలో
దానిమ్మపూలు వికసించి
పడిపోనున్నవి
రాత్రి చీకటిలోకి
నీవు మరల ప్రభాత కాంతిలా
కనిపించేంత వరకూ–

37. శరత్కాలపు రాలిన ఆకు

నా ద్వారా నీవు చూడవచ్చు
చెట్టు మొత్తాన్ని నగ్నంగా
దాదాపు జీవం లేకుండా,

నా సన్నటి గుసగుసలు
ఒకప్పటి వసంతకాలపు స్వప్నాలు
పునఃసృష్టి జోస్యాన్ని ప్రతిధ్వనిస్తాయి
కొత్త అవకాశాలను.

నేను సాక్ష్యాన్ని
మనం నశిస్తాము మరల జన్మించడానికి
కొత్త జీవితాన్ని గడపడానికని
పరిపూర్ణమైన ప్రేమతో, శక్తితో
బాధలు, ఆనందాలతో

✧✧✧✧✧

38. Autumn Day

On a silent
autumn day
I lie down
bare feet
on the green grass -
a soft silken blanket
tender like her bosom.
The sky peers
to console
my troubled soul.
In gliding stream
a dragonfly steals
the splendour of the setting sun
away.
Embroiled in blue
my mind turns briskly at
the sight of a dragonfly
dancing in the autumn sun.

✧✧✧✧✧

38. ఆకురాలు కాలపు రోజు

ఒక నిశ్శబ్దపు
ఆకురాలు కాలపు దినాన
నేను పడుకున్నాను
నగ్న పాదాలతో
పచ్చగడ్డిపైన
మెత్తటి సిల్కుదుప్పటి లాంటి పచ్చికపైన
ఆమె ఛాతీలా కోమలంగా ఉన్నదానిపై
ఆకాశం తొంగి చూసింది
కళవళపడ్తున్న ఆత్మను ఓదార్చడానికి.
ప్రవాహంలా ఎగుర్తూ
ఓ తూనీగ దొంగిలించింది
అస్తమయ సూర్యుని వైభవాన్ని
నీలి రంగులో లీనమైన నా మనసు
శరత్కాలపు ఎండలో
తూనీగ నృత్యాన్ని చూసి
వెంటనే మళ్లింది దానివేపు!

✧✧✧✧✧

39. Monsoon Lover

Rain pelts the tin roof.
By the window
he waits for the monsoon lover.

Every raindrop
adds fire to his desire.

This is the season of love
intensity keener than the last.

He knows she won’t return.

When the flood waters rise
wash away every scent
he will build
rainbow dreams again.

✧✧✧✧✧

39. వర్షాకాలపు ప్రియురాలు

రేకుల పైకప్పుపై వానచప్పుడు
కిటికీ పక్కన కూర్చుని
అతడు ఎదురుచూస్తున్నాడు వానాకాలపు ప్రియురాలి కోసం

ప్రతి వానచుక్కా
అతడి కోరికలో మంటను రేపుతున్నది.

ఇది ప్రేమ ఋతువు
గడచిన దానికన్నా తీవ్రమైనది

అతడికి తెలుసు ఆమె రాదని

వరదనీళ్లు పైకుబికినపుడు
ప్రతి వాసననూ కడిగివేస్తాయి
అతడు మరల నిర్మిస్తాడు
ఇంద్రధనుస్సుల స్వప్నాలను.

✧✧✧✧✧

40. Seawater

Ocean’s primal instinct
binds senses
to flesh to life.

Through mouth
essence of joy enters
the eternal soul.

Solar salt crystals
from evaporation
adorn the shores.

Presence seldom felt
it’s absence
makes everything tasteless.

✧✧✧✧✧

40. సముద్రపు నీరు

సముద్రపు సహజాతం అది
ఇంద్రియాలను
ముడిపెడ్తుంది దేహంతో.

నోటి ద్వారా
ఆనందపు సారం ప్రవేశిస్తుంది
పరమాత్మలో

సూర్యలవణ స్ఫటికాలు
ఆవిరి నుంచి వెడలి
తీరాలను అలంకరిస్తాయి.

అవి ఉన్నపుడు పట్టించుకోరెవరూ
కనిపించకపోతే
ప్రతిదీ రుచిలేనట్లు అనిపిస్తుంది.

✧✧✧✧✧

41. Beast of Burden

The room cold and silent.
Windows shut and closed
walls speechless.

What makes me
hopeless
lonely
tormented.

Its not that I have no one
to share my problems
but the fact:
only I bear
my own burden.

✧✧✧✧✧

41. బరువులు మోసే మృగం

గది చల్లగా నిశ్శబ్దంగా ఉంది
కిటికీలు మూయబడినాయి
గోడలకు మాటలు లేవు.

నాకేది ఆశలేకుండా చేస్తుందంటే
ఒంటరితనం
నన్ను చిత్రహింసలు పెడ్తుంది

నాకెవరూ లేరని కాదు
నా సమస్యలు పంచుకోవడానికి,
కాని, సత్యమేమిటంటే
నా బరువును
మోసేది నేనే!

✧✧✧✧✧

42. November

It's November again
season of frost and colors.

Everyday in November
a haunting emptiness
descends my heart.

Every year in November I remember
how you arrived.

Every November I remember
how I gave and gave and
emptied myself.

Every November I remember
how you betrayed and proved
how unworthy of salt you were.

✧✧✧✧✧

42. నవంబరు

నవంబరు వచ్చింది మరల
మంచు, రంగుల ఋతువిది

ప్రతిరోజూ నవంబర్‌లో
వెంటాడే శూన్యత
నా హృదయంలోకి దిగుతుంది.

ప్రతి సంవత్సరం నవంబర్‌లో
నేను గుర్తుకు తెచ్చుకుంటాను
నీవెలా వచ్చినదీ

ప్రతి సంవత్సరం నవంబరులో
నేను గుర్తుకు తెచ్చుకుంటాను
నేనెలా ఇచ్చి, ఇచ్చి నన్ను నేను ఖాళీ చేసుకున్నదీ–

ప్రతి నవంబరులో
నేను గుర్తుకు తెచ్చుకుంటాను
నీవు నన్నెలా మోసం చేసావో
నీకు అర్హత ఎలా లేదో ఋజువు చేసుకున్నావు కదా!

✧✧✧✧✧

43. Yama - Lord of Death

I admit
I was scared to
see or
meet
the invincible one.

Nobody has ever foreseen
the sudden
mysterious
assault of this power
to extinguish light.

I dared to watch
flames of this blaze
from a distance.

I was afraid to fall
like others.

After watching it
from close proximity
I am afraid
no more.

✧✧✧✧✧

43. యముడు

నేను ఒప్పుకుంటాను
నాకు భయం
అతడిని చూడడానికి
కలవడానికి
ఎవరూ జయించలేని అతడిని!

ఎవరూ చూడలేరు ముందుగా
అకస్మాత్తుగా, రహస్యంగా
దాడిచేసి జీవకాంతిని
ఆర్పే అతడి శక్తిని.

దూరం నుంచే
ఆ ప్రచండాగ్నిని చూసే
ధైర్యం చేసాను నేను.

అందరిలాగే పడిపోతానేమోనని
భయపడ్డాను నేను.

దగ్గర నుంచి గమనించాక
ఇప్పుడు నాకింక భయం లేదు.

✧✧✧✧✧

44. Wake from Dreaming

Late evening.
Sky grey.
Sunrays
travel at light speed
peep through my window
say hi
quickly disappear.
Where did the light go.

Landing
on a September afternoon
forty years ago
under a wide open sky
the highway to horizon
where did the time go.

Icy sidewalks.
Bare naked branches.
Moonlit loneliness.
Blooming lymphoma.
Dreaming
beyond the light and time.
Where did the life go.

✧✧✧✧✧

44. కలల నుంచి మేలుకో!

సాయంకాలపు ముగింపులో
ఆకాశం నల్లబడుతున్నది
సూర్యకిరణాలు ప్రయాణిస్తున్నాయి
కాంతివేగంతో, నా కిటికీ గుండా వచ్చి
పలకరించాయి– 'హి' –అని,
అదృశ్యమైనాయి అంతలోనే
ఎక్కడికిపోయింది వెలుగు?

నలభై ఏళ్ల క్రితం అడుగుపెట్టాను
సెప్టెంబరు మధ్యాహ్నం
విశాలమైన ఆకాశం కింద
అంచులకు దారితీసే రహదారి
కాలం ఎటుపోయింది?

మంచు నిండిన కాలిబాటలు
నగ్న శాఖలు
వెన్నెల ఒంటరితనం
విచ్చుకున్న లింఫోమా
కాంతి, కాలాలకు ఆవల
స్వప్నిస్తూ
ఎక్కడికి పోయింది జీవితం?

✧✧✧✧✧

45. Beings of Light

Music flows
from the hollowness of a flute.
I shall be
capable of any tune.

46. Next Moment

Glancing out from the window.
Eastern sky.

Sun washed spring clouds.
Color of a hawk's eye.
The ambrosial moment.

Evidence
of my survival?

There is nothing but
anticipation.

✧✧✧✧✧

45. కాంతి జీవులు

సంగీతం ప్రవహిస్తుంది
వేణువులోని ఖాళీలోంచీ
నాకు సామర్థ్యముండాలి
ఏ రాగాన్నైనా పలికించేందుకు-

46. మరుక్షణం

కిటికీ నుంచి బయటకు చూసాను
తూర్పు ఆకాశంలోకి,

సూర్యుడు కడిగిన వసంతమేఘాలు
డేగ కన్ను రంగులో
తేనెలా మధుర క్షణం

ఋజువు
నేను బతికి ఉన్నాననడానికి!
ఏమీలేదు అక్కడ
ఊహ తప్ప!

✧✧✧✧✧

47. Revival

Penitent winter parting.
Full moon.
Stars shining.

Where do they go
in the ticking seconds just as
dawn arrives?

Spring blossoms
at my door.

Once more
I have survived.

How does one go about
reviving?

The world
is filled with people
who have never lived.

✧✧✧✧✧

47. పునరుజ్జీవనం

పాపి శీతాకాలం నిష్క్రమణ
పూర్ణచంద్రుడు
ప్రకాశిస్తున్న తారలు

ఎక్కడికి వెళ్తాయవి
సెకండ్ల శబ్దంలో
ఉదయసంధ్య వచ్చేసరికి?

వసంతం పుష్పిస్తుంది
నా తలుపు వద్ద

మరొక్కసారి
బతికాను నేను

ఎలా సాధ్యమవుతుంది
ఈ పునరుజ్జీవనం?

ఈ ప్రపంచం నిండి ఉంది
ఎప్పుడూ జీవించని వాళ్లతో

✧✧✧✧✧

48. In Search of Light

Imagine a circle
no beginning no end.
Where would you be
if not inside the circle?
Cut the circle
no more inside or out.
Set yourself free
live beyond yourself.

~~~

A drop of water
breaks on falling
into millions of drips.
Imagine what would happen
when I fall.

~~~

The moon disappears
as clouds roll in.
My lonely heart
looks for the lost companion
my shadow

~~~

you and me
totally eclipsed tonight
blood moon blossoms

~~~

48. వెలుగును వెదకుతూ

ఒక వృత్తాన్ని ఊహించు
ఆది ఉండదు, అంతమూ ఉండదు
నీవెక్కడుంటావు
లోపలే కదా!
వృత్తాన్ని ఖండించు
లోనా కాదు బయటా కాదు ఇప్పుడు
నిన్ను నీవు విడుదల చేసుకో
నీకు ఆవల జీవించు నీవు.
.....
ఒక నీటి చుక్క
పగిలిపోతుంది కిందపడి
మిలియన్ శకలాలుగా
ఊహించు మరి ఏమవుతుందో
నేను పడి పోయినప్పుడు
.....
చంద్రుడు అదృశ్యమవుతాడు
మబ్బులు కమ్ముతున్నపుడు
నా ఒంటరి హృదయం వెదుకుతుంది
పోగొట్టుకున్న సహచరుడి కోసం
నా నీడ
.....
నీవు, నేను
ఈ రాత్రి గ్రహణంలా పూర్తిగా
రక్త చంద్రుడి వెన్నెలలు
.....

When I look
I don’t really see
what I want to see.

Only when
I don’t look
I see everything.

Do you see, what I see?

~~~

Highways
long, straight and open.

Skyways
broad, beckoning, ever expanding.

My life
curved, composite and confined.
~~~

Dreams
carved with fragments
could become
wings
but never do

~~~

Shining through
sunrays
burn thick fog
eliminate confusion
every day a new beginning
~~~

నేను చూసినప్పుడు
అది, చూడడం కాదు
నేను చూడాలనుకున్నది చూడడం

నేను చూడనప్పుడే
అన్నిటినీ చూస్తాను నేను.
నీవు చూస్తున్నావా నేనేమి చూస్తున్నానో?

.....

రహదారులు నేలపై
పొడుగ్గా, రేఖలా, ఆరుబయట
ఆకాశపు దారులు
విశాలంగా, రమ్మంటూ, విస్తరిస్తూ
నా జీవితం
వంపుగా, మిశ్రమంగా, పరిమితమై

.....

కలలు
శకలాలతో చెక్కబడి
రెక్కలుగా మారవచ్చు
కాని, మారలేవు

.....

పొగమంచును కాల్చివేస్తూ
సూర్యకిరణాలు ప్రకాశిస్తాయి.
సంశయాన్ని తొలగిస్తూ
ప్రతిరోజూ కొత్త ప్రారంభమే!

.....

Tenderly stroke
pulsations of my heart
season of blossoms
once gone
never return

~~~

Leaving behind shelter
a man
begins to dance
in the pouring rain
umbrella under his arm

~~~

This melancholy
so conspicuous
my heart
so heavy it has sunk
too deep to ever be raised

~~~

Without losing its luster
a candle can light many more.
We can illuminate too
many hearts
without ebbing a trace of SELF

~~~

I will go as far as the wind
to other side of the horizon.
I will fly as clouds fly
over valleys and hills.
Holding your hands, I will never retreat.

~~~
~~~

కోమలమైన తాడనం
నా హృదయ స్పందన
పూలు వికసించే ఋతువు
ఒకసారి పోతే మరల రాదిది.
.....
ఆశ్రయాన్ని వదిలి
ఒక మనిషి నృత్యం చేస్తున్నాడు
జోరువానలో
అతడి చేతికింద గొడుగు
.....
విషాదం ఎంత స్పష్టంగా ఉందంటే
నా హృదయం బరువై మునిగిపోయింది
పైకి రాలేనంత లోతులోకి.
.....
తన మెరుపును కోల్పోకుండా
కొవ్వొత్తి మరెన్నింటినో వెలిగిస్తుంది
మనమూ వెలిగించవచ్చు
మరెన్నో హృదయాలను,
స్వార్థపు జాడ లేకుండా!
.....
గాలి పోయినంత దూరం పోతాను
ఆకాశపు అంచుకావలి వేపుకు
ఎగుర్తాను మబ్బులెగిరినట్లు
లోయలపై, కొండలపై
నీ చేతుల్ని పట్టుకుని,
ఇక తిరిగిరాను.
.....

Sometimes you want to be alone.
When alone
you get lonely.
We often forget
alone we come
alone we depart.

~~~

Raindrops cling to naked branches
resist to let go.
With a smile
I realize
change rules life.

~~~

After I said no matter
whatever the question
my answer is “no”.
Innocently she asked
“will you marry me?”

~~~

Your love appears and vanishes
like the early morning star.
My heart wide open
broken many times
yet no visible scars

~~~

With rainbow dreams
I go to my beloved.
On entering her home

కొద్దిసార్లు ఒంటరిగా ఉండాలనుకుంటావు
ఒంటరిగా ఉన్నపుడు
మరింత ఒంటరివవుతావు.
మనం మరచిపోతాం-
ఒంటరిగా వచ్చాం
ఒంటరిగా నిష్క్రమిస్తామని.
.....
వానచుక్కలు అంటిపెట్టుకుంటాయి
నగ్నశాఖలను, వదిలిపోవు త్వరగా
ప్రతిఘటిస్తాయవి చిరునవ్వుతో
నేను గ్రహించాను
మార్పు పరిపాలిస్తుంది జీవితాన్నని.
.....
ఏమైనా ఫరవాలేదని అనుకున్నాక
ప్రశ్న ఏదైనా
నా సమాధానం -'లేదు'- అనే
అమాయకంగా ఆమె అడిగింది
'నన్ను పెళ్లి చేసుకుంటావా?'-
.....
నీ ప్రేమ ప్రత్యక్షమవుతుంది, అదృశ్యమవుతుంది
ఉదయతారలా
తెరచుకున్న నా హృదయం
ఎన్నోసార్లు బద్దలయ్యింది
కాని ఏ మచ్చలూ కానరావు.
.....
ఇంద్రధనుస్సు స్వప్నాలతో
నేను వెళ్తాను నా ప్రియురాలి వద్దకు
ఆమె ఇంటిలోకి అడుగుబెట్టగానే

I evaporate
without a trace.
What's the point
of an after life
a dewdrop on a rose.

~~~

A few drops of light
that's all I wish
poured out tenderly
to fill my soul
with iridescent dreams.

~~~

Let's dance
holding hands.
The silence trickling in
between us
more telling
than the conversation.

~~~

In your eyes
saturated with sadness
I see my loneliness
turned inside out.

Like a prayer on lips
you come to me in tiny words
never as a sacrament
no matter how hard I pray.

~~~

✧✧✧✧✧

నేను ఆవిరైపోతాను, జాడలేకుండా
అటువంటప్పుడు
ఏమున్నది మరణానంతర జీవితంలో?
గులాబీపై పొగమంచు బిందువు.

.....

కొన్ని కాంతిచుక్కల్ని
కోరుకున్నాను నేను
అనురాగంతో, నింపాను నా ఆత్మను
రంగురంగుల కలలతో

.....

మనం నృత్యం చేద్దాం చేతులు పట్టుకుని
నిశ్శబ్దం బొట్లుబొట్లుగా మనమధ్య
మన సంభాషణ కన్నా అదే ఎక్కువ చెబుతున్నది.

.....

నీ కళ్లలో విచారం
గూడుకట్టుకున్నది
నా ఒంటరితనం
లోనుంచి బయటకు, మారడం చూసాన్నేను

పెదాలపై ప్రార్థనలా
నీవు వస్తావు చిన్న మాటలతో,
ఎంత గట్టిగా ప్రార్థించినా
నీవు రావు 'మతకర్మ'లా!

✧✧✧✧✧

49. Intonation

The wind whispers
forgotten sounds of
nothingness.

For some feelings
words are too limiting
silence can describe it only.

I sit cross-legged
thinking
my search is vain.

We go through life the way
a kiss would fade away
in slow motion.

✧✧✧✧✧

49. శృతి

గాలి గుసగుసలాడుతున్నది
శూన్యపు
మరచిపోయిన శబ్దాలను...

కొన్ని భావాలకు సరిపోయే
పదాలుండవు, అవి పరిమితమే
నిశ్శబ్దమొక్కటే వర్ణించగలదు వాటిని.

కాలు మీద కాలు వేసుకుని
కూర్చుని ఆలోచిస్తున్నాను
నా శోధన వృధా

మనం వెళ్లే జీవన మార్గం
ఒక ముద్దుతో మాయమవుతుంది
నెమ్మదైన చలనంలో...

✧✧✧✧✧

50. Predictably Unpredictable

Some plants
sprout new roots and grow
from cut-off stems.

Some by seeds
lifted by wind
drop to the earth and settle
after a tumultuous odyssey.

The coconut seeds
ride waves
to reach unknown islands.

Peepal tree seeds
digested by birds
like blood-cells by chemotherapy
revive.

I have been cut-off
lifted by winds
dashed by waves
digested by birds
to be here.

✧✧✧✧✧

50. ఊహించలేని దానిని ఊహించి

కొన్ని మొక్కలు మొలకలెత్తుతాయి
కొత్త వేళ్లతో, పెరుగుతాయి
కొన్ని ఖండిత శాఖల్నుంచీ

కొన్ని విత్తనాలతో,
గాలితో పైకెత్తబడి, నేలపైబడి
ఓ గందరగోళపు ప్రయాణం తరువాత

కొబ్బరికాయలు
అలలపై తేలుతూ
చేరుకుంటాయి పేరు తెలియని ద్వీపాలను

మర్రివిత్తుల్ని
పక్షులు ఆరగించుకుంటాయి.
మందులు వాడినాక మరల
పెరిగే రక్తకణాల్లా బతుకుతాయి తిరిగి అవి.

నేను నరకబడినాను
గాలిచే లేవనెత్తబడినాను
అలలచే కొట్టబడినాను
పక్షులచే ఆరగించుకోబడినాను
ఇక్కడున్నాను.

✧✧✧✧✧

Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S. GENERAL SURGERY
M.Ch. CARDIOTHORACIC SURGERY
Fellow in VASCULAR SURGERY
Post graduate Diplomate in Human Rights
Post graduate Diplomate in Television Production
Cell animation Specialist- Heart Animation Academy
Computer Animation Specialist- Pentafour- Chennai
Web Engineer and Web Designer- Web City- Hyderabad
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

I. Poetry (Telugu)

1. Alchemy
2. Vaana Mabbula Kanthi Khadgam
3. Tea Kappulo Toofan
4. Tangeti Junnu
5. Karakatakam (Cancer)
6. Oka Sarassu – Aneka Hamsalu (Psychiatry)
7. Marana Saasanam
8. Sri Lalitha Sahasranama Stotram
9. Kuyyo – Morro Satakam
10. Bhairava Satakam

II. Poetry (English)

11. Shades
12. The Twilight Zone
13. My Poem is My Birth Certificate
14. The Pendulum Clock, The Gramophone, The Typewriter and The Pen
15. The Vigilance Whistle!
16. How to Cook a Delicious Poem
17. Windows and Apples
18. The Guerdon of Poesy
19. The Haste Land
20. Bees Need No Invitation When Flowers Bloom...
21. The Poet that launched a thousand poems
22. Walking with My Moon
23. Reflections

III. Stories, Novels, Essays… (Telugu

24. Katti Anchupai (Noir Stories)
25. Chupke – Chupke (Woman diseases)
26. Akshararchana
27. Deepa Nirvana Gandham (Death)
28. Swapna Sastram (Dreams-1)
29. Kalalu-Peeda Kalalu (Dreams-2)
30. Satyanveshanalo (Novel)
31. Sankya Sastram (Numerology)
32. Dr. Jayadev Cartoons (Cartoons)
33. Kathalu – kavitalu
34. Genome (Biotechnology Novel)

IV Stories, Novels, Essays (English)

35. In Search of Truth (Novel)
36. How to be happy (Philosophy)
37. Bouquet of Telugu Songs and Poems

V Translations (English to Telugu)

38. Iliad (Homer)
39. Odyssey (Homer)
40. Epic Cycle (Homer)
41. Three Greek Tragedies
42. The Poems of Sappho
43. Aeneid (Virgil)
44. Pilgrim's Progress (John Bunyan)
45. Paradise Lost (John Milton)
46. Paradise Regained (John Milton)
47. Divine Comedy (Dante)
48. Faust (Goethe)
49. World Famous Stories
50. Namdeo Dhasal Poetry
51. William Blake Poetry
52. Emily Dickinson Poetry – Part I
53. Emily Dickinson Poetry – Part II
54. Emily Dickinson Poetry – Part III
55. Emily Dickinson Poetry – Part IV
56. Emily Dickinson Poetry – Part V
57. Russian Poetry
58. Jalapatam (Eighteen English Poets)

59. Dabbu Manishi (Money Poetry)
60. Santi Yuddham (War-Peace)
61. Christu Adbhuta Geethalu
62. The Path of Christ
63. Silappadikaram
64. Manimekhala
65. Sangam Poetry
66. Conference of Birds (Attar)
67. Masnavi - Part 1
68. Masnavi - Part 2
69. Masnavi - Part 3
70. Masnavi - Part 4
71. Masnavi - Part 5
72. Masnavi - Part 6
73. Madhusala (Edward Fitzgerald)
74. Sougandhika (Master Poems in English-1)
75. Toorpu Padamara (Master Poems in English-2)
76. Prema Kurisina Velalo… (Master Poems in English-3)
77. Vallu Mugguru (Master Poems in English-4)
78. Alanati Kothagali (Master Poems in English-5)
79. Manchu Toofan (Master Poems in English-6)
80. Endaa – Vaana (Master Poems in English-7)
81. Pillanagrovi Pipupu (Master Poems in English-8)
82. Naalugu Dikkulu (Master Poems in English-9)
83. Allanta Doorana Aa Paata Vinavacche (Master Poems in English-10)
84. Divya Vastrala Kosam (Master Poems in English-11)
85. Oka Madhusala (Master Poems in English-12)
86. The Axion Esti (Odysseus Elytis)
87. Love & Death (Frederico Garcio Lorca)
88. Ten Thousand Lines (Edwin Cordevilla)
89. Century of Love (Roula Pollard)
90. Pablo Neruda Poetry
91. Mexican Poetry
92. Inanna (Queen of Heaven and Earth)
93. Sataroopa (A.K. Khanna)
94. Aamani (Master Poems in English-13)
95. Kotha Deepalu (Master Poems in English-14)

VI Translations (From Telugu, Hindi to English)

96. Bhagavatam (Potana)
97. Soundarya Lahari (Sankaracharya)

98. Modern Bhagavadgita
99. Samparayam (Suprasanna)
100. The Tree of Fire (Anumandla Bhoomaiah)
101. The Poems of Kuppam (Seeta Ram)
102. We Need a Language (T.W. Sudhakar)
103. The Broken Grammer (T.W. Sudhakar)
104. The Voice of Telangana (Madiraju Ranga Rao)
105. Fire and Ice (Rama Chandramouli)
106. The Tears of Bliss
107. This is no Streaking (Stories – K.K. Menon)
108. The Pool of Blood (Novel – Ampasayya Naveen)
109. Madhusala (Harivamsa Roy Bacchan)

New ones- to be released

110. Journey to Manasa Sarovar (English poetry)
111. Inanna (The queen of Earth and Heavens)
112. Smooth Hands- Sosonjan A. Khan- (Bilingual)
113. Dancing Winds- Maria Miraglia (Bilingual)
114. Moments- Alicja Kubreska (Bilingual)
115. Tayouan Pai Pai- Yaw-Chin Fang(Bilingual)
116. The World of Extinct Lamps- Izabela Zubko (Tri lingual)
117. Pearls of Wisdom- Pramila Khadun- (Bilingual)
118. The Wind my lover- Ade C. Manila-(Bilingual)
119. The Mystic Mariner- Madan Gandhi (Bilingual)
120. Ten Color Rainbow - The Poems from Poland (Bilingual)
121. The True Meaning of Life - Rashid Pelpuo
122. The Wind My Lover - Ade C. (Bilingual)
123. Jak Ziemia Po Pierwszym Deszezu - The Poems from Poland (Bilingual)
124. Prima Ballerina Roberta Di Laura
125. The Casket of Vermilion (English Poetry)
126. Barefoot to Arcadia - Aprilia Zank (Bilingual)
127. Lets be one in The One - George Onsy (Bilingual)
128. Riding the Tide - Ashok Bhargava (Bilingual)
129. The Collected poems of Dr. LSR Prasad and many more...

Ashok Bhargava is a poet, writer, community activist, public speaker, management consultant and a keen photographer. Based in Vancouver, he has published several collections of his poems: Riding the Tide, Mirror of Dreams, A Kernel of Truth, Skipping Stones, Half Open Door and Lost in the Morning Calm. His poetry has been published in various literary magazines and anthologies. Ashok is a Poet Laureate and poet ambassador to Japan, Korea and India. He is founder of WIN: Writers International Network Canada. Its main objective is to inspire, encourage, promote and recognize writers of diverse genres, artists and community leaders. He has received many accolades including Nehru Humanitarian Award for his leadership of Writers International Network Canada, Poets without Borders Peace Award for his journeys across the globe to celebrate peace and to create alliances with poets, and Kalidasa Award for creative writings.

Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్